www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 23 జూలై 2023 | 5 | పశ్చిమ గోదావరి

సూర్య మండల నమూనాతో కూరగాయల సాగు

వీరవాసరం: ప్రకృతి సేద్యం ద్వారా సూర్యమండల నమూనాతో కూరగాయల సాగు చేస్తే ఒక సంవత్సరం పొడవునా కూరగాయల దిగుబడి పొందవచ్చునని మండల ఇన్‌ఛార్జి దేవి నాగరాజు, వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం నరసన్నచెరువుపాలెంలో సూర్యమండల నమూనా ద్వారా కూరగాయల సాగు ఉద్దేశాన్ని రైతులకు వివరించారు. ఈ పద్ధతిలో ఎటువంటి రసాయన ఎరువులూ వాడకుండా జీవామృతం, కోడిగుడ్డు, నిమ్మరసం, అగ్నిఅస్త్రం వంటి కషాయాలను వాడటం ద్వారా ఆరోగ్యకరమైన, దుష్ప్రభావాలు లేనిటువంటి కూరగాయలను సమకూర్చుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు సతీష్‌కుమార్, అంబేద్కర్, శ్రీనివాస్, మురళీకుమార్, నవీన్‌కుమార్, ఎస్‌హెచ్‌జి మహిళలు, రైతులు పాల్గొన్నారు.

పోలీస్ విధులేస్తే

కఠిన చర్యలే..!

మహిళా పోలీసుల విధులపై పోలీస్ అధికారులకు ఎస్‌పిలు స్పష్టమైన ఆదేశాలు

బందోబస్తు, రిసెప్షన్, శాంతిభద్రతల విధులు అప్పగించొద్దని స్పష్టం

తరచూ పోలీస్ స్టేషన్‌కు పిలిపిస్తే చర్యలే

ఎట్టకేలకు ఫలించిన మహిళా పోలీసుల జాబ్‌ఛార్ట్ పోరు

క్షేత్రస్థాయిలో అమలుపై అనుమానాలు వెల్లువ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు (మహిళా పోలీసులు) పోలీస్‌స్టేషన్‌లో విధులు కేటాయిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని డిజిపి ఆదేశాల మేరకు జిల్లా ఎస్‌పిలు స్పష్టంగా కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. బందోబస్తు, రిసెప్షన్, శాంతిభద్రతలు వంటి పనులకు మహిళా పోలీసులను వినియోగించడం, తరచూ పోలీస్ స్టేషన్‌కు పిలిపించడం వంటివి చేయకూడదని తమ ఆదేశాల్లో పేర్కొన్నారు. దీంతో మహిళా పోలీసుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. మహిళా పోలీసులకు సంబంధించిన జాబ్‌ఛార్ట్ అమలు చేయాలని ఎప్పటి నుంచో ఉద్యోగులు న్యాయ పోరాటం చేస్తున్నారు. ఎట్టకేలకు మహిళా పోలీసుల పోరు ఫలించింది. మహిళా పోలీసులకు పోలీస్ విధులు కేటాయించబోమని రాష్ట్ర డిజిపినే స్పష్టం చేశారు. మహిళా పోలీసులకు సంబంధించిన జాబ్‌ఛార్ట్ వివాదంపై ఒకసారి పరిశీలిస్తే వారు చేసిన పోరాటం, సాధించిన గెలుపు గురించి ఎంత చెప్పినా తక్కువే అనిపిస్తోంది. వైసిపి ప్రభుత్వం వచ్చాక గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఈ సచివాలయాల్లో 11 శాఖలకు సంబంధించిన ఉద్యోగులను నియమించింది. దీనిలో డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫిషరీస్ అసిస్టెంట్, సర్వేయర్ వంటి పోస్టులతోపాటు గ్రామంలో మహిళల రక్షణకు సంబంధించి గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శుల ఉద్యోగులను నియమించింది. ఉమ్మడి జిల్లాలో దాదాపు 900కుపైగా గ్రామసచివాయాలు ఏర్పాటవ్వగా ప్రతి సచివాలయంలోనూ గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు నియమితులయ్యారు. వీరినే మహిళా పోలీసులగా పిలుస్తున్న పరిస్థితి ఉంది. మహిళా పోలీసులకు సంబంధించిన విధుల గురించి ఉద్యోగ నియామకాల సందర్భంగా ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. గ్రామ సచివాలయ పరిధిలో నేరాలకు సంబంధించిన సమాచారం పోలీస్‌స్టేషన్లకు ఇవ్వడం, మహిళలకు సంబంధించిన కేసులు సచివాలయ పరిధిలో జరిగితే హాజరుకావడం, సచివాలయ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించడం, ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లి చట్టాలపై అవగాహన కల్పించడం, గ్రామస్తులకు చట్టాల గురించి తెలియజేయడం వంటి విధులను నిర్వర్తించాల్సి ఉంది. అయితే మహిళా పోలీసులకు అందుకు విరుద్ధంగా విధులు కేటాయిస్తున్న పరిస్థితి ఉంది.

నిబంధనలు ఒకటి.. విధులు మరొకటి..!

మహిళా పోలీసులకు ప్రభుత్వం చెప్పిన జాబ్‌ఛార్ట్‌ను పూర్తిగా పక్కన పెట్టేశారు. వీరికి పూర్తిగా పోలీస్‌శాఖలో పనులు అప్పగించడం ప్రారంభించారు. సిఎం, విఐపిల పర్యటనలకు గ్రామాల్లో జాతరలు వంటి కార్యక్రమాలు జరిగితే బందోబస్తులకు, ఎస్ఐ, కానిస్టేబుల్ వంటి పరీక్షలు, పదోతరగతి, ఇంటర్ పరీక్షల కేంద్రాల వద్ద బందోబస్తులకు, రాత్రి 12 గంటల వరకూ డ్యూటీలు వేయడం వంటివి చేస్తున్నారు. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులను మహిళా పోలీసులుగా పేర్కొంటూ ప్రభుత్వం జిఒ జారీ చేయగా దీనిపై కొంతమంది ఉద్యోగులు కోర్టుకు వెళ్లారు. దీంతో ఆ జిఒను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం కోర్టులో తెలిపినప్పటికీ విధుల కేటాయింపు మాత్రం క్షేత్రస్థాయిలో ఆగలేదు. దీంతో మహిళా పోలీసులు తీవ్ర ఇబ్బందులు పడుతూ విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది సిఐలు, ఎస్ఐలు కానిస్టేబుళ్లు ఉన్నా మహిళా పోలీసులకే విధులు కేటాయించడం, వినకపోతే మెమోలు వంటివి జారీ చేస్తూ వేధింపులకు గురిచేయడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. దీనిపై మహిళా పోలీసులు అలుపెరగని పోరాటం చేస్తూనే ఉన్నారు. కోర్టు విచారణ సందర్భంగా మహిళా పోలీసులకు పోలీస్ విధులు కేటాయించబోమని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. డిజిపి ఆదేశాలు జారీ చేస్తారని పేర్కొన్నారు. అందులో భాగంగా శుక్రవారం మహిళా పోలీసులకు సంబంధించి పోలీస్ విధులు కేటాయించొద్దని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవంటూ డిజిపి జిల్లా ఎస్‌పిలకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శనివారం రెండు జిల్లాల ఎస్‌పిలు కిందిస్థాయి సిబ్బందికి మహిళా పోలీసులకు పోలీస్ విధులు కేటాయించొద్దంటూ స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

క్షేత్రస్థాయిలో అమలుపై అనుమానాలే

మహిళా పోలీసులకు పోలీస్ విధులు కేటాయించొద్దని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో అమలుపై పలు అనుమానాలు నెలకొన్నాయి. సిఐ, ఎస్ఐలు ఈ ఆదేశాలను పక్కాగా అమలు చేస్తారా అనే సందేహాలు అలముకున్నాయి. మహిళా పోలీసులను బెదిరించి, సమీక్షల పేరుతో స్టేషన్‌కు పిలిపించి పనులు చేయించుకునే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా మహిళా పోలీసులు తమ జాబ్‌ఛార్ట్ ప్రకారం పనిచేస్తారా, మళ్లీ పోలీస్ అధికారుల బెదిరింపులకు భయపడి తలొగ్గుతారా అనేది వేచిచూడాలి.

గోదావరి తగ్గుముఖం

కనకాయలంకలో తప్పని పడవ ప్రయాణం - ఊపిరి పీల్చుకున్న లంక గ్రామాల ప్రజలు, అధికారులు

ప్రజాశక్తి - ఆచంట

మండలంలో రెండు రోజులుగా ఉధృతంగా ప్రవహించిన వశిష్ఠ గోదావరి నెమ్మదిగా శాంతిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో శనివారం మండలంలో పెదమల్లం, కోడేరు, కరుగోరుమిల్లి, భీమలాపురం పుష్కర ఘాట్లు వద్ద కూడా వరద గోదావరి తగ్గుముఖం పట్టి రెండు అడుగుల మేర నీరు తగ్గింది. దీంతో లంక గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఆదివారం సాయంత్రానికి పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరిలో పడవల రాకపోకలపై నియంత్రణ ఇంకా కొనసాగుతోంది.

ఆచంటలో తగ్గిన గోదావరి ఉధృతి

వీడని ముసురు

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనాన్ని స్తంభించింది. వర్షం ఒక మోస్తరుగానే కురుస్తున్నా తెరిపివ్వకుండా కురవడంతో జనం గడప దాటి బయలకు వెళ్లే పరిస్థితి లేకుండాపోయింది. జోరు వర్షాల కారణంగా నాట్లు ఆలస్యమవుతున్నాయని రైతులు వాపోతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మరో 24 గంటలు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

యలమంచిలి: గోదావరి వరద ఉధృతి శనివారం కూడా నిలకడగా కొనసాగింది. దీంతో మండలంలో వరద ప్రభావిత ప్రాంతమైన కనకాయలంకలో ప్రజలు రాకపోకలకు పడవలను ఆశ్రయించాల్సి వచ్చింది. విద్యార్థులు సగానికి సగంపైగా పాఠశాలలు, కళాశాలకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉన్నారు. శనివారం రాత్రికి కొంత వరద ప్రభావం తగ్గే అవకాశం ఉన్నప్పటికీ లంక గ్రామాల ప్రజల్లో ఆందోళన వీడలేదు. మూడు రోజులుగా పనుల్లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడి ప్రజలకు ప్రభుత్వం వెంటనే నిత్యావసర సరుకులను అందించి ఆదుకోవాలని టిడిపి నాయకుడు ముస్కూడి రాంబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

యలమంచిలి మండలం కనకాయలంక కాజ్‌వే వద్ద

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

గోదావరి వరదపై కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - యలమంచిలి

వరద ముంపు ప్రాంతాల్లో అవసరమైన సహాయక చర్యలు చేపట్టడానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. మండలంలోని కనకాయలంక గ్రామంలో కాజ్‌వే, గోదావరి ఉధృతిని ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి ఉధృతి నిలకడగా ఉండి తగ్గుముఖం పడుతుందన్నారు. ప్రస్తుతానికి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, వదంతులు నమ్మొద్దని అన్నారు. అధికారుల సూచనలకు అనుగుణంగా అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలిరావడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు వరద సహాయ, పునరావాస కార్యక్రమాల్లో ఎటువంటి లోటుపాట్లూ లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. వరద ప్రభావానికి గురయ్యే గ్రామాల్లో నిత్యావసర వస్తువులు, కాయగూరలు, గ్యాస్ సిలెండర్లు, వాటర్ ప్యాకెట్లు తదితర వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. తుపాన్ రక్షిత భవనాలు, ప్రభుత్వ భవనాలు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికిన మరమ్మతులు ఉంటే పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల మందులను, పాముకాటు విరుగుడు మందును ఉంచుకోవాలని డిఎంహెచ్‌ఒను ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి, హౌసింగ్ ఇఇ బి.వెంకటరమణ, తహశీల్దార్ సునీల్‌కుమార్, ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాణి, మత్స్యశాఖ అధికారి డి.ఏడుకొండలు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

అసైన్డ్ భూములు వాస్తవ లబ్ధిదారులకే అప్పగించాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి వాస్తవ లబ్ధిదారులకే అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం శనివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సుబ్బారావు మాట్లాడుతూ అసైన్డ్ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ సరైనది కాదని, దీనివల్ల వాస్తవ పేదలకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేబినెట్ నిర్ణయం అమలైతే భూస్వాములకు మేలు తప్ప వాస్తవ లబ్ధిదారులకు, దళితులకు, పేదలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్డినెన్స్‌ను పునఃపరిశీలించాలని, లేనిపక్షంలో పేదలే రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే పేదలు, దళితుల చేతుల్లో ఉన్న భూములను లాక్కునే ప్రయత్నాలు ప్రారంభించారని, దీనిపై జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు. జిల్లాలో వరద ప్రమాద హెచ్చరికలు జారీ అవుతున్న దృష్ట్యా సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు, కండెల్లి సోమరాజు, సహాయ కార్యదర్శి బల్ల చినవీరభద్రరావు, శేషపు ఆశ్రియ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

రైతులకు ప్రభుత్వ సాయం పెంచాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ప్రజాశక్తి - భీమవరం

సార్వా సీజన్ ప్రారంభమైనందున రైతులకు అందించే ప్రభుత్వ సాయాన్ని మరింత పెంచి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పంట పొలాలు ముంపునకు గురికాకుండా, మురుగు సాఫీగా వెళ్లేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు సాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సార్వా సీజన్‌లో రైతులకు పెట్టుబడుల ఇబ్బందులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రైతుభరోసా సాయాన్ని పెంచి అర్హులైన సన్న, చిన్నకారు, పేద, కౌలు రైతులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రత్యేకంగా కౌలు రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేకంగా పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం ప్రచార ఆర్భాటం ఉన్నంతగా కార్యాచరణ లేదని విమర్శించారు. వారికి ఇవ్వాల్సిన గుర్తింపు కార్డులు, రుణాలు, నష్టపరిహారం, ఇతర సాయం సరిగ్గా అందడం లేదన్నారు. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, రుణాలు, పంట నష్టపోయినప్పుడు నష్టపరిహారం నేరుగా వారికే అందించాలని కోరారు. ఈ సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను విపరీతంగా పెంచేసి, రైతులకు ఇచ్చే వేల కోట్ల సబ్సిడీని కోత పెట్టేసిందన్నారు. ఎరువులకు ఇచ్చే సబ్సిడీని కొనసాగించాలన్నారు. ఎరువులు, పురుగుమందుల ధరలు నియంత్రించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సన్న, చిన్నకారు, పేద రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి రుణాలన్నీ మాఫీ చేయాలని బలరాం కోరారు. ఒకవైపున బడా బాబులకు, కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలిస్తూ, పైగా లక్షల కోట్లు ఎగ్గొడుతున్నా ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. కష్టపడి పంటలు పండించి, దేశానికి అన్నం పెడుతున్న రైతుల రుణాలు మాఫీ చేయడానికి ప్రభుత్వాలకు చేతులు రావడం లేదని అన్నారు.

సర్రాజు కుటుంబానికి టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి పరామర్శ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

మాజీ ఎంఎల్ఎ, క్షత్రియ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కీర్తిశేషులు పాతపాటి సర్రాజు కుటుంబాన్ని టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి శనివారం పరామర్శించారు. భీమవరంలోని సర్రాజు ఇంటికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత సర్రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్రాజు తనయుడు, క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీనివాసరాజును కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గోకరాజు రామరాజు, పెదబాబు (బుజ్జిరాజు), ఎఎస్.రాజు పాల్గొన్నారు.

పూలమాల వేస్తున్న సుబ్బారెడ్డి

పోస్టర్ ఆవిష్కరించిన నేతలు

25న సంయుక్త కిసాన్ మోర్చా సదస్సు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న భీమవరంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) సదస్సు స్థానిక ప్యాడీ అండ్ రైస్‌మర్చంట్స్ హాలులో నిర్వహించనున్నట్లు ఎస్‌కెఎం సమన్వయ కమిటీ కన్వీనర్ ఆకుల హరేరామ్ తెలిపారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సదస్సు వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరేరాం మాట్లాడుతూ ఈ నెల 30న విజయవాడలో ఎఐకెఎస్‌సి ఆధ్వర్యాన రాష్ట్రస్థాయి నిర్వహించనున్నారని, దీనిలో ఆలిండియా నాయకులు పాల్గొంటారని తెలిపారు. భీమవరం, విజయవాడల్లో జరిగే సదస్సులకు రైతులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలోని ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్నకాలంలో పెద్దఎత్తున ఆందోళనలకు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో అఖిలభారత అగ్రగామి కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు లంకా కృష్ణమూర్తి, జిల్లా నాయకులు దండు శ్రీనివాసరాజు, ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, రైతు నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

మణిపూర్ దారుణాలపై బిజెపి తీరు దుర్మార్గం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

మణిపూర్‌లో దారుణాలపై బిజెపి ప్రభుత్వాలు వ్యవహరించిన తీరు దుర్మార్గమని శ్రామిక మహిళా సంఘం (సిఐటియు) నేతలు డి.కళ్యాణి, ఎ.అజయకుమారి తీవ్రంగా విమర్శించారు. మణిపూర్ ఘటనల పట్ల ప్రభుత్వాల తీరును నిరసిస్తూ శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్వేషపూరితంగా అమాయక కుకీ గిరిజనులపై మారణకాండకు తెగబడుతున్న మైతేయిల అరాచకత్వానికి ప్రభుత్వం, పోలీసులు మద్దతుగా నిలవడం దారుణమన్నారు. గత మూడు నెలలుగా మహిళలు అత్యాచారాలు, హత్యలకు గురవుతున్నా ప్రధాని మోడీ మౌనం వహించడం హేయమని విమర్శించారు. ఇతర దేశాల్లో యుద్ధాల్ని ఆపానని చెప్పుకునే ప్రధాని మోడీ ఇక్కడ మూడు నెలలుగా జరుగుతున్న ఘోరకలిని చూస్తూ మౌనంగా ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు. దీనిపై కేవలం ఒకరిద్దరి అరెస్టులతో కప్పిపుచ్చాలని చూడటం ఏమాత్రం సరికాదని విమర్శించారు. దాడులకు పాల్పడిన సంస్థలు, వ్యక్తులపైన కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ఘోరకలిని ప్రతిఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంటపాడు: మణిపూర్‌లో మారణకాండను ఆపాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన తాడేపల్లిగూడెం రైల్వే గూడ్స్‌షెడ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి మాట్లాడగా నేతలు సత్తి కోదండరామరెడ్డి, సాయిరెడ్డి, ఎస్‌విఎస్.రెడ్డి, తేతలి నాగిరెడ్డి, కర్రి సుబ్బిరెడ్డి, అడపా ఆంజనేయులు, ఆకుల నారాయణ పాల్గొన్నారు.

వీరవాసరం: మహిళలపై మణిపూర్‌లో జరుగుతున్న దాడులను అరికట్టాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ బిజెపి పాలనకు మణిపూర్ మాయని మచ్చని అన్నారు. 70 రోజులుగా మణిపూర్ రగిలిపోతుంటే చేష్టలుడిగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిక్కులు చూస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని అల్లర్లను అదుపు చేయాలని, శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

భీమవరంలో నినదిస్తున్న శ్రామిక మహిళలు

మాట్లాడుతున్న గోపాలన్

వెలుగు విఓఎల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్

భీమవరం రూరల్: విఒఎల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో అడ్డగర్ల అజయకుమారి అధ్యక్షతన విఒఎల జిల్లా సమావేశం జరిగింది. ముఖ్యఅతిథి గోపాలన్ మాట్లాడుతూ గ్రామాల్లో మహిళల ఐక్యతకు, చైతన్యానికి కృషి చేస్తున్న విఒఎలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళల్లోకి తీసుకెళ్లేందుకు, రైతుభరోసా కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న డ్వాక్రా గ్రామ సంఘాలను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసం కృషి చేస్తున్న విఒఎలు కనీస వేతనాలు, ఇతర సౌకర్యాలు లేక ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాలపరిమితి జిఒను తీసుకొచ్చి విఒఎలను తొలగించే ప్రయత్నం చేస్తుందని, దీనివల్ల మరింత ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విఒఎల సంఘం నాయకులు నిర్మలాదేవి మాటాడుతూ అనేక దఫాలుగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో దశలవారీ ఆందోళనకు సిద్ధమవుతున్నామన్నారు. జిల్లాలో అన్ని మండలాల్లోనూ విఒఎలను కదిలించి ఉద్యమిస్తామన్నారు. శ్రామిక మహిళ నాయకులు డి.కళ్యాణి మాట్లాడుతూ స్కీమ్ వర్కర్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. విజ్ఞతతో ఆలోచించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోట పద్మావతి, గోవిందమ్మ, సూర్యకుమారి, వరలక్ష్మి, విజయమ్మ, కనకదుర్గ, ఝాన్సీ, అనురాధ పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ప్రతి ఒక్కరూ వ్యసనాలకు దూరంగా ఉండి, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకుసాగాలని స్వామి వివేకానంద ట్రస్ట్‌కు చెందిన మాతాజీలు ప్రవ్రాజిక దివ్య ఆత్మ ప్రాణ మాతాజీ, ప్రవ్రాజిక త్యాగనిష్టప్రాణ మాతాజీ పేర్కొన్నారు. భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 'కెరీర్ బిల్డింగ్' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాల మహిళా సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కో ఆర్డినేటర్ డాక్టర్ పి.భువనేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాతాజీలు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, ఆత్మజ్ఞానం, ధైర్యం, శక్తి వీటిని ఆత్మబలంతో ఉపయోగించుకుంటే మనిషి సాధించలేనిదంటూ ఏమీ ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్‌వి.రంగరాజు, కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఇన్‌ఛార్జి డాక్టర్ బిహెచ్‌విఎన్.లక్ష్మి, వివేకానంద ట్రస్ట్‌కు చెందిన ఎం.శ్రావ్య శృతి, డాక్టర్ భువనేశ్వరి పాల్గొన్నారు.

పారిశుధ్యరహిత గ్రామంగా వల్లూరు

ప్రజాశక్తి - ఆచంట

పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా వల్లూరు గ్రామాన్ని పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి జివివి.సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వల్లూరు ఆర్‌అండ్‌బి రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలంతా ఐక్యతతో ఉంటేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయన్నారు. రహదారులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

26న గణపవరం మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - గణపవరం

ఈనెల 26న గణపవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందని ఎంపిడిఒ జి.జ్యోతిర్మయి తెలిపారు. ఈ సమావేశానికి మండ పరిషత్ అధ్యక్షులు దండు వెంకటరామరాజు అధ్యక్షత వహిస్తారని చెప్పారు. సమావేశానికి ఎంపిటిసిలు, అధికారులు, సర్పంచులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

మావుళ్లమ్మకు 10 గ్రాముల బంగారం విరాళం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలోని శ్రీమావుళ్ళమ్మకు భీమవరానికి చెందిన కె.సాయివిశాల్‌వర్మ పది గ్రాముల బంగారం శనివారం ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ సహాయ కమిషనర్ ఇఒ యర్రంశెట్టి భద్రాజీ దాతకు ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు.

'మాసేనమ్మ'కు రూ.ఐదు లక్షల హుండీ ఆదాయం

ప్రజాశక్తి - ఆచంట

పెదమల్లం మాసేనమ్మకు ఆలయానికి హుండీ ద్వారా రూ.ఐదు లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ ఆర్‌బివిఎస్.రామచంద్రకుమార్ తెలిపారు. ఆలయ హుండీని శనివారం సాయంత్రం లెక్కించారు. రెండు నెలలకుగాను ఈ ఆదాయం వచ్చిందన్నారు.

'వసుధ' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - భీమవరంరూరల్

వసుధ ఫౌండేషన్ 25 సంవత్సరాలుగా విద్య, వైద్యం, ఉపాధి సేవలు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో అందించడం అభినందనీయమని, ఫౌండేషన్ సభ్యులు మంతెన కృష్ణంరాజు, వెంకటరామరాజు సోదరులు ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఫౌండేషన్ కన్వీనర్, సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు ఆకాంక్షించారు. శనివారం వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజు 85వ పుట్టినరోజు సందర్భంగా వసుధ కార్యాలయంలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కృష్ణంరాజు మాట్లాడుతూ సహాయం చేయాలన్న సంకల్పంతో వసుధ ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మావుళ్లమ్మ దేవస్థానం పూర్వపు ఇఒ భూపతిరాజురాజు ఆనంద స్వరూపవర్మ, శశి విద్యాసంస్థల కరస్పాండెంట్ మురళీకృష్ణ పాల్గొన్నారు

జగన్ హయాంలోనే పాఠశాలల అభివృద్ధి

ప్రజాశక్తి - ఆచంట

ప్రభుత్వ పాఠశాలలను 'నాడు-నేడు' ద్వారా అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందిస్తున్నారని సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్ అన్నారు. కొడమంచిలి హైస్కూల్లో విద్యార్థులకు రెండో దశలో వచ్చిన పుస్తకాలను శనివారం సీతారామ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాల విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వ స్కూల్లో అర్హత గల ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పోలిశెట్టి వనమరాజు, పుచ్చకాయల రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమవరంలో 'మహాశక్తి'

ప్రజాశక్తి - భీమవరం రూరల్

టిడిపి జిల్లా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో భీమవరం పట్టణం చినరంగనిపాలెం 6, 7 వార్డుల్లో మహాశక్తి కార్యక్రమం శనివారం నిర్వహించారు. టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎమ్‌డి షబీన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక మహిళలను కలిసి చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి పథకాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబీన మాట్లాడుతూ టిడిపి గెలిచిన వెంటనే మహిళలు ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని, కుటుంబంలో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం పథకంతో ఏడాదికి రూ.15 వేలు అందిస్తారని తెలిపారు. తెలుగు మహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ మాట్లాడుతూ 18 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు మహిళలందరికీ నెలకు రూ.1500 అందిస్తారన్నారు. తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమాబేగం మాట్లాడుతూ భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరతో మహిళలు కట్టెలపొయ్యిపై ఆధారపడాల్సి వచ్చిందని, చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి.పద్మ, ప్రధానకార్యదర్శి గూడూరి సుబ్బారావు, భీమవరం నియోజవర్గ ఐటిడిపి ఛాంపియన్ మరపట్ల శ్యాంబాబు, మహిళా విభాగ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

మినీ మేనిఫెస్టోతో పేదలకు మరింత లబ్ధి

ఉండి:టిడిపి అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోతో ప్రజలకు మరింత లబ్ధి చేకూరుతుందని నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెగంటి రూత్ కళ అన్నారు. శనివారం కలిగొట్ల గ్రామంలో నిర్వహించిన మహాశక్తి కార్యక్రమంలో భాగంగా ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు సూచనల మేరకు రూత్ కళ ఆధ్వర్యంలో తెలుగు మహిళలు ఇంటింటికీ తిరిగి ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో చేకూరే లబ్ధిని, టిడిపి అధికారంలోకి వస్తే చేకూరే లబ్ధిని వివరిస్తూ మినీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంచిపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కలిగొట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రరాజు సూర్యనారాయణ రాజు, కలిగొట్ల గ్రామ సర్పంచి మాదిరెడ్డి సూర్యసత్యనారాయణ, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు వత్సవాయి సుజాత, వేగేశ్న అనంతలక్ష్మి, మజ్జి వెంకట రామలక్ష్మి, నాయకులు జుత్తిగ శ్రీనివాస్, పేరిచర్ల బాల కృష్ణంరాజు, కిన్నెర వెంకన్న పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి - నరసాపురం

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని నరసాపురం ట్రాఫిక్ ఎస్ఐ వి.అప్పలరాజు అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో శనివారం ప్రత్యేక హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద సమయంలో హెల్మెట్ రక్షణ కవచంగా ఉంటుందన్నారు. అనంతరం హెల్మెట్ ధరించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

నాడు-నేడు పనుల పరిశీలన

మొగల్తూరు : పాతపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను మండల ప్రత్యేక అధికారి వి.విజయలక్ష్మి శనివారం పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం గ్రామంలోని జగనన్న లేఅవుట్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఆమెవెంట హౌసింగ్ ఎఇ ఫణీంద్ర ఉన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

సమైక్యతకు జాతీయ జెండా ప్రతీక

జిల్లావ్యాప్తంగా జాతీయ పతాక స్వీకరణ దినోత్సవం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

స్వాతంత్ర్య ఉద్యమానికి జాతీయ జెండా స్ఫూర్తిగా నిలిచిందని, భారతదేశ గౌరవాన్ని, ఔన్నత్యాన్ని చాటిచెప్పిన మన జాతీయ జెండా రాజ్యాంగపరంగా ఆమోదించిన రోజును భారతీయులందరూ జరుపుకోవాలని ఆర్‌డిఒ దాసి రాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో జాతీయ జెండా రాజ్యాంగపరంగా ఆమోదించిన రోజున పురస్కరించుకుని శనివారం భారీ జెండాతో, ప్లకార్డులు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, మహాత్మాగాంధీ చిత్రపటాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ దాసి రాజు మాట్లాడుతూ జాతీయ సమైక్యతకు జాతీయ జెండా ఒక ప్రతీకగా నిలుస్తుందన్నారు. పింగళి వెంకయ్య రూపొందించిన ఈ జాతీయ జెండాను 1921లో గాంధీ స్వీకరించి స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తిగా తీసుకున్నారన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకటరమణ మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన కార్యక్రమమని, ప్రపంచదేశాల్లో గుర్తింపు పొందిన జాతీయ జెండా నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం లూథరన్ హైస్కూల్ నుంచి మున్సిపల్ కార్యాలయం మహాత్మాగాంధీ విగ్రహం, తహశీల్దార్ కార్యాలయం వరకూ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లూథరన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మణిరాజు, బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు, శామ్యూల్ రాజు, కమల్ రాజు, కె.ఇందిర, కె.శిరీష, ఎమ్‌డి సరోజని, మైలాబత్తుల ఐజాక్ బాబు పాల్గొన్నారు.

పాలకొల్లు మున్సిపల్ పాఠశాలలో...

పాలకొల్లు : పాలకొల్లులోని జివిఎస్‌విఆర్‌ఎం మున్సిపల్ పాఠశాలలో హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్ అధ్యక్షతన జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీ ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ జెండా అంటే స్వాతంత్ర్య స్ఫూర్తి అని, అదో బాధ్యత అని అన్నారు. 1947 జులై 22న త్రివర్ణ పతాకాన్ని జాతీయ జెండాగా ఆమోదించారని, ఆ తర్వాత రిపబ్లిక్ ఆఫ్ ఇండియా జాతీయ జెండాగా పరిగణించారని వివరించారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి : డిఆర్ఒ కె.కృష్ణవేణి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో బాలలను గుర్తించడం ఎంత ముఖ్యమో, గుర్తించిన బాలల పర్యవేక్షణ అంతే ముఖ్యమని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి అన్నారు. శనివారం స్థానిక డిఆర్ఒ ఛాంబర్‌లో బాలకార్మికుల జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ బాల కార్మికులను గుర్తించిన అనంతరం వారిని పాఠశాలలో చేర్పించడం, సంరక్షణ ఏర్పాట్లు తదితర విషయాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. గుర్తించిన బాలలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తే మళ్లీ పనిలోకి పంపే పరిస్థితులు ఉంటాయని, అలాకాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో ఆక్వా, ప్యాకింగ్ తదితర పరిశ్రమలు, హోటళ్లు, సెలూన్లు, ఆటోమొబైల్ వర్క్‌షాప్‌లు, గృహ, ఇతర నిర్మాణ రంగాలు తదితర ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి బాల కార్మికులను గుర్తించా లన్నారు. 14 సంవత్సరాలకు పైబడి 18 సంవత్సరాల వయస్సులోపు ఉన్న బాలలను చదువుకోవడానికి ప్రోత్సహిం చాలన్నారు. అవసరమైన వారిని హాస్టళ్లలో చేర్పించాలన్నారు. జిల్లా కార్మిక శాఖాధికారి ఎ.లక్ష్మి మాట్లాడుతూ నెల రోజులుగా పోలీస్, ఐసిడిఎస్, విద్య, కార్మిక శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తనిఖీల్లో 33 మంది బాలలను గుర్తించామని, వారందరినీ పాఠశాలలో చేర్పించామని తెలిపారు. వీరిలో 16 మంది 14 సంవత్సరాల్లోపు బాలలుగా ఉన్నారన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం యాజమాన్యం నుండి రూ.85,712 వసూలు చేసి సంబంధిత పిల్లలకు అందజేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. నరసాపురం మండలంలోని ఇటుక బట్టీల్లో పని చేసేందుకు బెంగాల్ నుండి వస్తున్నారని, వారు నవంబర్ నుండి ఏప్రిల్ వరకు ఇక్కడ పని చేసి తిరిగి వెళ్లిపో తారని, ఆ సమయంలో వారి పిల్లల చదువు కోసం బెంగాలీ టీచర్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి ఎవి.సుబ్బరాజు, భీమవరం ఆర్‌డిఒ దాసి రాజు, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ సభ్యులు సిహెచ్.సత్యనారాయణరావు, ఇండస్ట్రీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి కె.శోభారాణి, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ బి.భానునాయక్, ఐసిడిఎస్ అధికారి బి.సుజాతరాణి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎం.సుధీర్, మున్సిపల్ కమిషనర్లు కెటి.సుధాకర్ (భీమవరం), డాక్టర్ కె.వెంకటేశ్వరరావు (నరసాపురం) పాల్గొన్నారు.

ఎంటియు 1271 నూతన వంగడం విడుదలలో

మార్టేరు శాస్త్రవేత్తల కృషి అభినందనీయం

ప్రజాశక్తి - పెనుమంట్ర

తెగుళ్లను తట్టుకుని, అధిక దిగుబడులు అందించే ఎంటియు 1271 నూతన వరి వంగడం విడుదల చేయడంలో శాస్త్రవేత్తల కృషి అభినందనీయమని జిల్లా వ్యవసాయాధికారి జెడ్ .వెంకటేశ్వరరావు అన్నారు. మార్టేరు వరి పరిశోధనా సంస్థలో శాస్త్రవేత్తలు, డివిజన్, మండల వ్యవసాయాధికారులతో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌నకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శాస్త్రవేత్తలు మరిన్ని పరిశోధనలు చేసి రైతులకు మేలైన వరి వంగడాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి నాట్లు వేసే దశలో ఉందని, పొలంబడి కార్యక్రమాలు నిర్వహించి రైతులకు సాగులో వారికి సలహాలు, సూచనలు అందించాలన్నారు. వ్యవసాయ పరిశోధనా సంస్థ ఎడిఆర్ డాక్టర్ ఎం.భరతలక్ష్మి మాట్లాడుతూ నూతన వరివంగడం రూపకల్పన ఎంతోగర్వకారణమన్నారు. 1271 రకం తెగుళ్లను తట్టుకుంటుందని, ఎక్కువగా తెగుళ్ల బెడద కూడా ఉండదన్నారు. అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.శ్రీనివాస్, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.శ్రీనివాస్, డాక్టర్ వి.భువనేశ్వరి, డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, డాక్టర్ ఆనంద్‌కుమార్, డాక్టర్ ఎంవి.కృష్ణాజీ, ప్రధాన శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు జనసేన అధ్యక్షులుగా సురేంద్ర

పాలకొల్లు :పాలకొల్లు పట్టణ జనసేన అధ్యక్షులుగా శిడగం సురేంద్ర సంతోష్ కుమార్ నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శి గా కొమ్ముల దినేష్ బాబు, ఉపాధ్యక్షులుగా పినిశెట్టి శ్రీనివాస్, విన్నకోట కృష్ణ బాబు, కార్యదర్శులుగా పసుపులేటి వరుణ్, యాళ్ల రవీంద్ర నాయుడు, బొద్దాని శిరీష్ కుమార్, సలాది సాదిక్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పాలకొల్లు ప్రెస్ క్లబ్‌లో జిల్లా కార్యదర్శి బోనం చినబాబు నూతన కమిటీని ప్రకటించారు. సంయుక్త కార్యదర్శిగా అటికెల కోటేశ్వరరావు, కెల్లక నాగరాజు, పోకల షణ్ముఖ సాయి, ముచ్చర్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా వెంకట్ సూర్యనారాయణ, మరికొందరు నియమితులయ్యారు.

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఆకివీడు :విద్యార్థులు ఉద్యోగులుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందే విధంగా తయారు చేయడమే 2020 నూతన విద్యా విధానం లక్ష్యమని ఆ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సిహెచ్.హరినాథ్ అన్నారు. విద్యా విధానంపై విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన పలు మార్గదర్శక సూత్రాలను సూచించారు.

943వ రోజుకు అన్న క్యాంటీన్‌లో అన్నదానం

పాలకొల్లు :పాలకొల్లు అన్న క్యాంటీన్ వద్ద 943వ రోజు శనివారం అబ్బూరి హనుమంతరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా అమెరికాలోని ఫ్లోరిడాలో ఉంటున్న వారి కుటుంబ సభ్యులు జాక్సన్ ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. వారికి ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పట్టణ అధ్యక్షులు జివి కృతజ్ఞతలు తెలిపారు.

CHANGE OF NAME

I, KASUKURTHI MADHU LATHA W/o.VEDURU KESAVA SAIRAM, D.No.25-1/1-24, Islam Peta, Pathebada, Near Vedharaj Theatre, Eluru, Eluru Dist, A.P-534002. Have Changed My Surname from **KASUKURTHI MADHU LATHA (Old Name) To VEDURU MADHU LATHA (New Name)** hence forth I am being called as **VEDURU MADHU LATHA (NEW NAME)** for all practical purposes.

పాస్‌పోర్టు పోయినది

ప॥గో॥జిల్లా, గణపవరం మండలం, ముగ్గళ్ళ గ్రామనికి చెందిన గేడి సాయిలక్ష్మి, భర్త: గేడి శ్రీనివాస్ అనునా యొక్క **పాస్‌పోర్టు నెంబర్ L1623903** ముగ్గళ్ళ గ్రామం నుండి గణపవరం ఆటోలో వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

గేడి సాయిలక్ష్మి
భర్త గేడి శ్రీనివాస్, ముగ్గళ్ళ,
గణపవరం మండలం, ప॥గో॥ జిల్లా.
సెల్: 79953 08066

వైసిపి హయాంలో ప్రజల వద్దకే పథకాలు : చెరుకువాడ

ప్రజాశక్తి - పెనుమంట్ర

పెనుమంట్రలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చెరుకువాడ

వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం పెనుమంట్ర-1, మాముడూరు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వివిధ ధృవపత్రాల కోసం దరఖాస్తు చేస్తున్నవారికి 2490 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్ర సర్పంచి తాడిపర్తి ప్రియాంక, మాముడూరు సర్పంచి గూడూరు దేవేంద్రుడు, ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), జెపిటిసి సభ్యులు కర్రి గౌరీ సుభాషిణి, వైస్‌ఎంపిపి వాసంశెట్టి కిరణ్, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, తహశీల్దార్ దండు అశోక్ వర్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భీమవరం రూరల్:ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం పట్టణంలో శనివారం 10, 23, 36 వార్డుల్లో జరిగిన జగనన్న సురక్ష సభల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఈ నాలుగేళ్ల పాలనలో 98 శాతానికిపైగా అమలు చేశామన్నారు. ప్రజలకు నేరుగా మేలు జరిగే విధంగా సిఎం జగన్ పనిచేస్తున్నారని, ఇప్పటివరకూ లబ్ధిదారుల ఖాతాల్లో మూడు లక్షల కోట్లకు పైగానే నగదును జమ చేశామన్నారు. అయితే పేదలకు సిఎం జగన్ మేలు చేస్తుంటే సహించలేని చంద్రబాబు, పవన్ వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. అనంతరం వివిధ ధృవపత్రాల కోసం దరఖాస్తు విద్యార్థులకు, ప్రజలకు పత్రాలను పంపిణీ చేశారు.

తాడేపల్లిగూడెం:జగనన్న సురక్ష. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ అన్నారు. స్థానిక 28, 29, 30 వార్డుల్లో శనివారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అర్బన్ స్పెషలాఫీసర్ దాసరి సావిత్రి మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో పథకాలు అందుకోలేని వారికి కూడా ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో దృశ్యకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, వార్డు ఇన్‌ఛార్జులు, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు గృహ సారథులు, కన్వీనర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గణపవరం : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్నసురక్ష లక్ష్యమని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. పిప్పర సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పమ్మిలక్ష్మి, ఎంపిడిఒ జి.జ్యోతిర్మయి, డిటి ఎం.సన్యాసిరావు పాల్గొన్నారు.

పెనుగొండ:ప్రతి ఒక్కరూ బేధాభిప్రాయాలు వదిలి సోదరభావంతో మెలగాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. నడిపూడి, తామరాడ గ్రామాల్లో 'జగనన్న సురక్ష' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుతో పాటు సుభాష్ చంద్రబోస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం ఎంతో లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పోడూరి గోవర్ధన, నడిపూడి, తామరాడ సర్పంచులు పాల్గొన్నారు.

ఉండి:అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎంపిడిఒ అడబాల వెంకట అప్పారావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎస్.వీరస్వామినాయుడు అన్నారు. ఉండి-1 సచివాలయంలో సర్పంచి కమతం సౌజన్య బెనర్జీ, చెరుకువాడలో సర్పంచి కొండవీటి సాంబశివరావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, జగనన్న సురక్ష మండల కన్వీనర్ బులుసు వెంకట రామకృష్ణ, మండల విస్తరణాధికారి అందే కొండలరావు పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No. 183-191/15th FC, GGMP-Mpl Funds & General /2023-24, Dated: 21-07-2023

The Commissioner, Municipal Corporation, Eluru, invites tenders from interested, eligible bidders for **"Supply and Delivery of JCB 30, Supply of Skid Steer Loader, CC Roads, Repairs to various bridges, Repairs to potholes & Providing High Mast Poles in Municipal Corporation, Eluru"** Total No of works is 9 with an amount of **Rs.210.65 Lakhs.**

Tender schedules are available on e-procurement market place from 24-07-2023. Last date of receipt of tenders is 28-07-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax : 08812 - 245990)

Sd/- **COMMISSIONER,** Municipal Corporation, Eluru

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 34/2022
in O.S.No. 160/2014

Petitioner /D.H.R.:
కొప్పాడ రాజశేఖర్
Respondent /J.D.R.:
బోణమ్ మురళీ కృష్ణ ఆంజనేయులు
J.D.R. /Respondent Address:
బోణమ్ మురళీ కృష్ణ ఆంజనేయులు, తండ్రి: వెంకట సత్యనారాయణ, డో.నెం. 2-1, కోమటి గుంట, H/o. కోలనపల్లి, కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా. ఎ.పి.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు / డి.హెచ్.ఆర్. మీకు నోటీసులను కోర్టు మరియు పోస్టు ద్వారా ఎన్నిసార్లు పంపినా మీరు తీసుకొనక Avoid చేయుచున్నందున, మీరు **ది.11-08-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని మీ ఆక్షేపణలు తెలియ జేసుకోవలెను.** లేని ఎడల పై పిటీషను పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
B.ANDREWS
పిటీషనరు తరుపు అడ్వకేట్, భీమవరం.
భీమవరం, 22-7-23. సెల్: 92908 42975

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 1087/2022
in O.S.No. 354/2014

Petitioner: Kattta Satyavathi @ Satya Krishna & Another
VS
Respondent:
Oggu Naga Suresh Babu & 6 Others
Respondent Address:
ఆకురాతి హసనశ్రీ, భర్త: గంటి రవితేజ, డో.నెం. 2-38-1ఎ, ధ్వజస్థంబం వీధి, తణుకు, ప॥గో॥జిల్లా, ఎ.పి.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు మీకు నోటీసులను కోర్టు మరియు పోస్టు ద్వారా ఎన్నిసార్లు పంపినా మీరు తీసుకొనక Avoid చేయుచున్నందున, మీరు **ది.27-07-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని మీ ఆక్షేపణలు తెలియ జేసుకోవలెను.** లేని ఎడల పై పిటీషను పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
SIMHACHALAM PASTULA (SIVA)
పిటీషనరు తరుపు అడ్వకేట్, భీమవరం.
భీమవరం, 22-7-23. సెల్: 93971 51099

పుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్

విద్యతోనే మానవ అభివద్ధి : కలెక్టరు ప్రశాంతి

ప్రజాశక్తి - యలమంచిలి

మానవ అభివృద్ధి విద్యతోనే సాధ్యమని, ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శనివారం చించినాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెమిస్టరు-2 టెక్ట్స్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాఠశాలలో గతంలో ఉన్న సౌకర్యాలను, ప్రస్తుత సౌకర్యాలను బేరీజు వేసుకుని చదువుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత శ్రద్ధ పెడుతుందో అర్థం చేసుకోవాలన్నారు. బాగా చదువుకుంటే మనం ఉన్నత స్థానంలో నిలబడతామని, ప్రతి ఒక్కరూ పెద్దలపట్ల గౌరవం, చదువు పట్ల మక్కువ, పట్టుదల, దీక్ష ఉన్నప్పుడే మంచి ఫలితాలు సాధించగలుగుతామన్నారు.

నాడు - నేడు పనులు పరిశీలన

నాడు-నేడు పనులను కలెక్టరు పరిశీలించారు. టాయిలెట్ల నిర్వహణ పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఒ ఆర్.వెంకటరమణ, తహశీల్దారు సునీల్‌కుమార్, ఎంఇఒ కృష్ణంరాజు, ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరాజు, గ్రామ సర్పంచి డి.రాజమణి, విద్యా కమిటీ ఛైర్మన్ ఆర్.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 1088/2022
in O.S.No. 354/2014

Petitioner: Kattta Satyavathi @ Satya Krishna & Another
VS
Respondent:
Oggu Naga Suresh Babu & 6 Others
Respondent Address:
ఆకురాతి హసనశ్రీ, భర్త: గంటి రవితేజ, డో.నెం. 2-38-1ఎ, ధ్వజస్థంబం వీధి, తణుకు, ప॥గో॥జిల్లా, ఎ.పి.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు మీకు నోటీసులను కోర్టు మరియు పోస్టు ద్వారా ఎన్నిసార్లు పంపినా మీరు తీసుకొనక Avoid చేయుచున్నందున, మీరు **ది.27-07-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని మీ ఆక్షేపణలు తెలియ జేసుకోవలెను.** లేని ఎడల పై పిటీషను పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
SIMHACHALAM PASTULA (SIVA)
పిటీషనరు తరుపు అడ్వకేట్, భీమవరం.
భీమవరం, 22-7-23. సెల్: 93971 51099

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 1086/2022
in O.S.No. 354/2014

Petitioner: Kattta Satyavathi @ Satya Krishna & Another
VS
Respondent:
Oggu Naga Suresh Babu & 6 Others
Respondent Address:
ఆకురాతి హసనశ్రీ, భర్త: గంటి రవితేజ, డో.నెం. 2-38-1ఎ, ధ్వజస్థంబం వీధి, తణుకు, ప॥గో॥జిల్లా, ఎ.పి.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు మీకు నోటీసులను కోర్టు మరియు పోస్టు ద్వారా ఎన్నిసార్లు పంపినా మీరు తీసుకొనక Avoid చేయుచున్నందున, మీరు **ది.27-07-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని మీ ఆక్షేపణలు తెలియ జేసుకోవలెను.** లేని ఎడల పై పిటీషను పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
SIMHACHALAM PASTULA (SIVA)
పిటీషనరు తరుపు అడ్వకేట్, భీమవరం.
భీమవరం, 22-7-23. సెల్: 93971 51099

బహిరంగ ప్రకటన

ఈ ప్రకటన మూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన **యనమదల మహిత** గారు ది.06-06-2022 సం॥రం తేదీన ఏలూరు నగరం, పవర్‌పేట, టి.యస్.నెం. 627రు దాఖలా చ॥గ॥139-86లు స్థలము, డో.నెం. 22బి-5-25రు, అసెస్‌మెంటు నెం. 10750228580రు దాఖలా ఆర్.సి.సి. డాబా బిల్డింగును వారి తండ్రి గారైన **యనమదల గాంధీ గారి నుండి దఖలు పొంది ఏలూరు ఆర్.ఓ.లో దస్తావేజు నెం. 6758/2022రుగా రిజిస్ట్రీ పొందియున్నారు.** సదరు ఆస్థికి సంబంధించి నటువంటి ఒరిజినల్ దస్తావేజు యొక్క లింకు దస్తావేజును జిరాక్సు తీయించుకొను నిమిత్తం సత్రంపాడు నుండి ఏలూరులోని కోర్టు సెంటరుకు వెళ్ళుచుండగా మార్గమధ్యలో అనగా క్రొత్త బస్‌స్టాండు మధ్యలో సదరు **ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 3611/1980రు ఎచ్చటనో పడిపోయినది.** సదరు దస్తావేజు గురించి నా క్లయింటు ఎంత వెతికినను దొరికియుండలేదు. సదరు దస్తావేజు దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసు గల వారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది. సదరు పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు మరియు ఒరిజినల్ లింకు దస్తావేజునకు సంబంధించిన ఆస్థిపై ఋణము మంజూరు చేయుటకు గాను, బ్యాంకు సంబంధిత కార్యకలాపాలు, వ్యవహారములు యందు ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు, క్లయిములు ఉన్న ఎడల సదరు బ్యాంకు వారికి గాని, ఈ క్రింది అడ్రసు గల వారికి గాని వ్రాతపూర్వకముగా రిజిష్టరు పోస్టు ద్వారా ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోగా తెలియపర్చవలెను. లేనిచో సదరు విషయములో ఎటువంటి ఆక్షేపణలు లేని నిర్వివాదమైన నిష్పేచ్చి గల ఆస్థిగా భావించి బ్యాంకు వారు ఋణమును మంజూరు చేయుదురు. సదరు గడువు తదుపరి వచ్చు ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని బ్యాంకు వారు పరిగణనలోనికి తీసుకొనరనియు మరియు అట్టివి ఏమియూ బ్యాంకు వారిని బైండు చేయజాలవని తెలియపర్చుడమైనది.

ఎస్.రంగారావు
అడ్వకేట్, సత్రంపాడు, ఏలూరు.
ఏలూరు, 21-7-23. సెల్: 98669 98949